క్లుప్తంగా

పల్స్‌పోలియో విజయవంతం చేయాలి

భైంసాటౌన్: భైంసా డివిజన్‌లో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ఇద్రిస్ ఘోరి ఒక ప్రకటనలో సూచించారు. డివిజన్ వ్యాప్తంగా పల్స్ పోలియో చుక్కల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. బస్టాండ్, కమ్యూనిటీ హాళ్లలో పోలియో చుక్కల పంపిణీ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు.

పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

కుంటాల: పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యురాలు శృతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 15 పంచాయతీల్లో చిన్నారులను గుర్తించి 26 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమ, మంగళవారాల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని పేర్కొన్నారు.

పేదింటి బిడ్డకు రెండు ఉద్యోగాలు



ఆనందం

కడెం: మండలంలోని లక్ష్మీసాగర్‌కు చెందిన చెప్యాల ఆనందం ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాల్లో జూనియర్ లెక్చరర్, టీజీటీ ఉద్యోగాలకు ఎంపికై సత్తాచాటాడు. చిన్నప్పుడే తల్లి మృతిచెందడం, పేదరికంతో గేదెలు మేపడం, పెళ్లిళ్లలో బ్యాండ్ కొట్టడం, వీఎస్ఎస్ కూలీ పనులకు వెళ్లేవాడు. సోదరుడు భూమన్న, బంధువుల సహకారంతో చదివాడు. ఖానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టెన్త్, ఆసిఫాబాద్ సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్, నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ, తెలంగాణ యూనివర్సిటీలో ఎంఎస్సీ ఫిజిక్స్ పూర్తిచేశాడు. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని మైనార్టీ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. గత 12 ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగ కోసం ఎదురుచూస్తూ గురుకుల ఉద్యోగాలు సాధించడం పట్ల బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తంచేశారు.

భర్త ప్రోత్సాహంతో..



రాణి

నర్సాపూర్(జి): మండల కేంద్రానికి చెందిన పుట్టి రాణి గురుకుల ఫలితాల్లో టీజీటీ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. ఈమె గత నాలుగేళ్లుగా ముధోల్ కేజీబీవీలో ఫిజికల్ సైన్స్ సీఆర్టీగా పనిచేస్తున్నారు. భర్త సతీశ్ ప్రోత్సాహంతో టీజీటీగా ఎంపికవడం సంతోషాన్ని ఇచ్చిందని ఆమె తెలిపారు.


జూనియర్ లెక్చరర్‌కు సన్మానం



అనితను సన్మానిస్తున్న సభ్యులు

కుభీర్: మండల కేంద్రానికి చెందిన దొంతుల అనిత ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించారు. ఆమెను స్థానిక శిశు మందిర్ పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు శనివారం సన్మానించారు. విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు లింగపెల్లి కిషన్, పాఠశాల అధ్యక్షుడు ప్యాత లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పిరాజి, కమిటీ సభ్యులు దొంతుల లింగన్న, ప్రధానాచార్యులు హన్మండు, సీఆర్పీ ఆనంద్ తదితరులు ఉన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి



కూలీలతో మాట్లాడుతున్న డీఆర్డీవో

లక్ష్మణచాంద: ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని కనకాపూర్ గ్రామంలోని చెరువులో చేపడుతున్న ఉపాధి పనులను శనివారం ఆమె పరిశీలించారు. కూలీలకు పలు సూచనలు చేశారు. తర్వాత పొట్టపెల్లి(కే), చామన్‌పెల్లి, పీచర గ్రామాల నర్సరీలని పరిశీలించారు. మొలకలు రానిచోట మళ్లీ విత్తనాలు నాటాలన్నారు. మునిపెల్లిలో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఏపీవో ప్రమీల, టీఏలు తదితరులు ఉన్నారు.

పరీక్షలంటే భయం వీడాలి

మామడ: విద్యార్థులు పరీక్షలంటే భయం వీడాలని మానసిక వైద్యనిపుణుడు, మోటివేషనల్ స్పీకర్ డా. అల్లాడి సురేష్ అన్నారు. మండలంలోని పొన్కల్ జెడ్పీ సెకండరీ పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు పరీక్ష సమయంలో ఒత్తిడి జయించడం అంశంపై శనివారం అవగాహన కల్పించారు. హెచ్ఎం అరవింద్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా గడ్డెన్నవాగు కెనాల్

- చివరి వరకు అందని సాగునీరు

భైంసాటౌన్: మండలంతోపాటు ముధోల్, లోకేశ్వరం మండలంలోని దాదాపు 20 గ్రామాల్లో పంటలకు సాగు నీరందించాలన్న ఉద్దేశంతో భైంసాలో గడ్డెన్నవాగు ప్రాజెక్టు నిర్మించారు. 2000లో ప్రాజెక్టు మంజూరు కాగా, 2006లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్టు నుంచి భైంసా మండలం వాలేగాం మీదుగా ముధోల్ మండలం ఎడ్‌బిడ్, లోకేశ్వరం మండలం రాజురా వరకు సాగు నీరందించాలని దాదాపు 42 కి.మీ ప్రధాన కాలువ నిర్మించారు. దీని ద్వారా 14 వేల ఆయకట్టుకు సాగు నీరందించాలి. కాగా, ప్రస్తుతం లక్ష్యం మేరకు సాగునీరందడం లేదు. ప్రధాన కాలువ నిర్మించి దాదాపు 22 ఏళ్లు కావస్తున్నా.. సరైన మరమ్మతు లేక తరచూ గండ్లు పడుతున్నాయి. గతేడాది వాలేగాంలో కాలువకు గండి పడి నీరంతా సమీపంలోని పంటపొలాల్లోకి చేరడంతో రైతులు నష్టపోయారు. ఇటీవల భైంసా సమీపంలో కాలువలో ప్రమాదకరస్థాయిలో నీరు ప్రవహించగా, బలహీనమైన కాలువ సీసీ దెబ్బతిని నీరు వృథాగా పోయింది. కాలువ నిర్వహణ సక్రమంగా చేపట్టకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగిపోయి నీటి ప్రవాహానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కొన్నిచోట్ల కాలువ గట్టు దెబ్బతింది. దీంతో చివరి ఆయకట్టు వరకు నీరు చేరడం లేదు. ఈ విషయమై సంబంధిత అధికారులను వివరణ కోరగా, కాలువ మరమ్మతు కోసం ప్రతిపాదనలు పంపించినట్లు పేర్కొన్నారు.



పిచ్చిమొక్కలతో నిండిపోయిన గడ్డెన్నవాగు ప్రాజెక్టు కాలువ



భైంసా సమీపంలో దెబ్బతిన్న కాలువ సీసీ లైనింగ్



కాలువలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



భైంసాలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఖానాపూర్: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

భైంసాటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల పూర్తి చిత్తశుద్ధి ఉందని, ఇందులో భాగంగానే 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించిందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు శంకర్ చంద్రే అన్నారు. కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. అటల్ దేవిదాస్, అంజద్ షేక్, మహమ్మద్ షఫీ, మండలాధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: స్థానిక జగన్నాథ్‌రావు చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, నాయకులు సతీశ్‌రెడ్డి, సచిన్, కిశోర్‌నాయక్, సంతోష్, రమేశ్, గంగాధర్, సత్యం, సురేశ్, శంకర్, శెట్టి శ్యాం, జహీర్ అహ్మద్, ఆసిఫ్‌అలీ, షౌకత్‌పాషా, లక్ష్మీపతిగౌడ్, శ్రీపాద శేషాద్రి, రవి, కిశోర్, సంతోశ్ ఉన్నారు.

పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్‌కాలనీలో శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పండితులు శరత్ చంద్ర శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్ చైర్మన్ సంతోష్, ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేందర్‌రావు పూజలు చేశారు. భక్తుల కోసం సీజీఆర్ ఫౌండేషన్ సహకారంతో అన్నదానం, మహా ప్రసాదాన్ని అందజేశారు. రాత్రికి బోనాల ఊరేగింపు, అమ్మవారికి సమర్పించారు.

అర్హులందరికీ ఉచిత విద్యుత్ అందించాలి



కడెం: పెద్దూర్‌లో జీరో బిల్లు అందజేస్తున్న ఏఈఈ సుమన్‌కుమార్



వినియోగదారుకు జీరో బిల్లు అందిస్తున్న ఎమ్మెల్యే రామారావుపటేల్, డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి

- ఎమ్మెల్యే రామారావుపటేల్

భైంసాటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలకు తెల్ల రేషన్‌కార్డును ప్రామాణికం చేసిందని, దీంతో కార్డులు లేని నిరుపేదలు ప్రయోజనం పొందలేకపోతున్నారని ఎమ్మెల్యే రామారావుపటేల్ ఆరోపించారు. గృహజ్యోతి అమలులో భాగంగా శనివారం పట్టణంలోని కిసాన్‌గల్లిలో పలువురు లబ్ధిదారులకు విద్యుత్ 'జీరో బిల్లు' అందజేత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 200 యూనిట్లపై విద్యుత్ వినియోగించిన నిరుపేదలకు ఉచిత విద్యుత్ యూనిట్లు మినహాయించి, మిగిలిన యూనిట్లకు మాత్రమే బిల్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త రేషన్‌కార్డులు త్వరగా మంజూరు చేసి అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ బి గంగాధర్, బీజేపీ పట్టణాధ్యక్షులు మల్లేశ్వర్, నాయకులు గాలి రవి, తాడేవార్ సాయినాథ్, పోశెట్టి, డీఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏడీఈ ఆదిత్య, ఏఈ మోహన్, సిబ్బంది ఉన్నారు.

గృహజ్యోతి జీరో బిల్లులు

కడెం: గృహజ్యోతి పథకంలో భాగంగా కడెం, పెద్దూర్‌లోని విద్యుత్ వినియోగదారులకు శనివారం జీరో బిల్లు అందజేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగానికి ఈ పథకం వర్తిస్తుందని ఏఈఈ సుమన్‌కుమార్ పేర్కొన్నారు. 200 యూనిట్లు దాటితే బిల్లు చెల్లించాలని తెలిపారు. విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

సోన్: మండల కేంద్రంలో శనివారం జీరో విద్యుత్ బిల్లును ఎంపీపీ బర్ల మానసరెడ్డి, ఎంపీడీవో సురేష్ అందించారు. ఏఈ శ్రీనివాస్‌తోపాటు హరీశ్‌రెడ్డి, నరేశ్, శ్రీనివాస్ నర్సయ్య, జక్క రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

పెంబి: మండల కేంద్రంలో విద్యుత్ లబ్ధిదారులకు జీరో బిల్లులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వప్నీల్‌రెడ్డి, ఏఈ శ్రీనివాస్ అందజేశారు. నాయకుడు శంకర్, శ్రీను, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ గృహజ్యోతి

లోకేశ్వరం: అర్హులందరికీ గృహజ్యోతి పథకం అందిస్తామని విద్యుత్ ఏఈ శివప్రసాద్ అన్నారు. మండలంలోని ధర్మోర గ్రామంలో గృహజ్యోతి పథకం పొందడానికి కావల్సిన ధ్రువపత్రాలకు సంబంధించిన గోడ ప్రతులను శనివారం ఇంటింటికీ తిరిగి జేఎల్ఎం అందజేశారు. జేఎల్ఎం గంగాధర్ ఉన్నారు.

ఘనంగా శ్రీపాదరావు జయంతి



నిర్మల్‌టౌన్: పూలమాలలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్



సారంగపూర్: నివాళులర్పిస్తున్న ఎంపీపీ సవితాబాయి, తదితరులు

నిర్మల్‌టౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కమిషనర్ సీవీఎన్ రాజు, కౌన్సిలర్లు ఉన్నారు.

సారంగపూర్: ఎంపీడీవో కార్యాలయంలో శ్రీపాదరావు జయంతిని నిర్వహించారు. ఎంపీపీ సవితాబాయి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి, లక్ష్యనాయక్, బొల్లోజి నర్సయ్య, రాజు పాల్గొన్నారు.

కడెం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అలెగ్జాండర్, ఎంపీడీవో అరుణలు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్, ఏపీవో జయదేవ్, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఉన్నారు.

ఖానాపూర్: ఎంపీడీవో కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేశారు. ఎంపీడీవో సునీత, అధికారులు, సిబ్బంది చంద్రశేఖర్, నర్సింహస్వామి, మదన్‌మోహన్, శివ, జయలలిత ఉన్నారు.



ఖానాపూర్: వేడుకల్లో పాల్గొన్న అధికారులు

మామడ: మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకల్లో ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, ఎంపీవో గోవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని సబ్‌స్టేషన్లలో ఆదివారం విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి తెలిపారు. బుధవార్‌పేట్, పాత బస్టాండ్, కలెక్టరేట్, ఇందిరానగర్, శాస్త్రినగర్, భాగ్యనగర్, బర్కత్‌పురా,బాగులవాడ,ప్రియదర్శినినగర్,చిక్కడపల్లి, పాన్‌గల్లీ, విజయనగర్‌కాలనీ,గొల్లపేట్,చైన్‌గేట్‌ప్రాంతాల్లోఉదయం 9 నుంచి 11 వరకు సరఫరా ఉండదన్నారు.

భైంసారూరల్: దేగాం సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతు కారణంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా ఉండదని డీఈ శ్రీనివాస్ తెలిపారు.

భైంసాటౌన్: భట్టిగల్లి, పురాణబజార్, జుల్ఫికర్ గల్లి, పంజేషాచౌక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ మోహన్ పేర్కొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్

లక్ష్మణచాంద: రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు తహసీల్దార్ జానకి తెలిపారు. బాబాపూర్, నర్సాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ జానకి, డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ అజీజ్, లక్ష్మణచాందలో తహసీల్దార్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. 40 దరఖాస్తులను పరిశీలించి రైతుల సమస్యలు పరిష్కరించారు. రెవెన్యూ సిబ్బంది వెంకటేశ్, సతీశ్, ఉన్నారు.

ప్రజలు ఐకమత్యంతో మెలగాలి

భైంసారూరల్: ప్రజలు ఐకమత్యంతో మెలగాలని ఎమ్మెల్యే రామారావుపటేల్ అన్నారు. మండలంలోని కామోల్ గ్రామంలో శనివారం మహాపోచమ్మ, మహాలక్ష్మీ ఆలయాల ప్రథమ వార్షికోత్సవానికి ఆయన హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే దశలవారీగా పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ఆలయకమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. తర్వాత గ్రామంలో సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి భూమిపూజచేశారు. మండల ఉపాధ్యక్షుడు నర్సారెడ్డి, నాయకులు సోలంకిభీంరావు, పండిత్ పటేల్, సాంబ్లీ రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామారావుపటేల్

ఆలయంలో పూజలు

మహాపోచమ్మ, మహాలక్ష్మీ అమ్మవార్లను మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను సన్మానించారు. నాయకులు అమేందర్, ప్రతాప్‌సింగ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

అవకాశమిస్తే పోటీ చేస్తా

సోన్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఆదిలాబాద్ టికెట్ ఇస్తే పోటీ చేస్తానని జిల్లా ఇందిరా మహిళా సాధికారత సంఘం సభ్యురాలు ఆత్రం సుగుణ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. అవకాశమిస్తే పోటీ చేస్తానన్నారు. మండల అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాజనర్సింహారెడ్డి, సాయన్న, గడ్డం స్వామి, నర్సారెడ్డి, పెద్ద లస్మన్న, గంగాధర్, లింగన్న, బర్మా దాస్, కిషన్‌రెడ్డి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎంపీ టికెట్ కేటాయించాలని దరఖాస్తు చేసుకున్న ఆత్రం సుగుణ మండల కేంద్రానికి శనివారం వచ్చారు. మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, నాయకులు శ్రీనివాస్, రాంరెడ్డి, లింగారెడ్డి, నరేశ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



సోన్: మాట్లాడుతున్న ఆత్రం సుగుణ

సంక్షిప్తంగా

బీజేపీ నాయకులపై ఫిర్యాదు

లక్ష్మణచాంద: ప్రభుత్వ కార్యాలయంలో బీజేపీ సమావేశం నిర్వహించడం సరికాదని, వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అడిషనల్ కలెక్టర్ కిశోర్ కుమార్, జెడ్పీ సీఈవో గోవింద్‌కు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఫిర్యాదు చేశారు. మండల అధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్ మాట్లాడుతూ ఎంపీపీ చాంబర్‌లో శుక్రవారం బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించడాన్ని తప్పుపట్టారు. నాయకులు ఈటెల శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, లింగారెడ్డి, ప్రభాకర్, లింగారెడ్డి, తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలన

ఖానాపూర్: పట్టణంలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం శనివారం పరిశీలించారు. కాలనీలతోపాటు పార్కును సందర్శించి పరిసరాలను శుభ్రం చేయించారు. చైర్మన్, వైస్ చైర్మన్ కావలి సంతోష్ నూతనఎన్నికైన సందర్భంగా పట్టణంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ పరిమి లత సురేష్‌తోపాటు పలువురు నాయకులు వారిని సన్మానించారు.

'కొత్తవారికి టికెట్ కేటాయించొద్దు'

కడెం: ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కొత్తవారికి టికెట్ కేటాయించవద్దని బీజేపీ మండల అధ్యక్షుడు కాశవేని శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పోయే నాయకుడికే టికెట్ కేటాయించాలని కోరారు. నాయకులు మందపల్లి రమేశ్, రమణారెడ్డి, రవీందర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడికి అష్టోత్తర పూజలు

కడెం: మండలంలోని దిల్దార్‌నగర్, ఎలగడప, సారంగపూర్ గ్రామల సమీపంలోని అక్కకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం అష్టోత్తర పూజలు నిర్వహించారు. అర్చకుడు వొద్దిపర్తి వెంకటరమణచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

వైభవంగా పల్లకిసేవ

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవరకోట దేవస్థానంలో పల్లకి సేవను శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు చేపట్టి, వివిధ పూలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

ప్రారంభమైన సప్తాహం

ముధోల్: మండల కేంద్రంలోని పశుపతినాథ్ ఆలయంలో అఖండ హరినామ సప్తాహం శనివారం ప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 9 వరకు సప్తాహం కొనసాగనుంది.

పరామర్శ

భైంసారూరల్: మండలంలోని హజ్గుల్ గ్రామానికి చెందిన ఏఎస్సై బాలాజీపటేల్ మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే నారాయణరావుపటేల్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట భోజారాంపటేల్, శ్యాంరావుపటేల్, శంకర్ చంద్రే, షేక్ అంజద్, గజానన్‌పటేల్, రావుల శ్రీనివాస్, ప్రకాశ్, ఆత్మరామ్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌టౌన్: పాకాల ఫౌండేషన్ చైర్మన్ రాంచందర్ మామ ఇటీవల మృతిచెందాడు. ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని రాంచందర్ ఇంటికెళ్లి శనివారం పరామర్శించారు.

సంగీతంలో శిక్షణ

ముధోల్: మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం సంగీత ప్రముఖ్ మెట్టొల్ల సాయినాథ్ ఆధ్వర్యంలో సంగీతంలో శిక్షణ నిర్వహించారు. ఆరోగ్య భారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భైంసా గురుకృప వొకేషన్ కళాశాల డైరెక్టర్ రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. హెచ్ఎం సారథిరాజు, పాఠశాల సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్, కార్యదర్శి మానాజీ ఉన్నారు.

పెండింగ్ దరఖాస్తుల పరిశీలన

నర్సాపూర్(జి): ధరణి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండలంలోని రాంపూర్‌లో పెండింగ్ దరఖాస్తులను తహసీల్దార్ శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఆర్ఐ వేణు గోపాల్, పంచాయతీ కార్యదర్శి నవనీత్ కుమార్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని వట్టోలి గ్రామంలో ఉపాధి నిధులు రూ.3 లక్షలతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకుడు కుర్మె సాయన్న శనివారం ప్రారంభించారు. నాయకులు సాయారెడ్డి, సురేష్, గ్రామ కార్యదర్శి రాములు, కారోబారి ఉన్నారు.

పాఠశాలలో సైన్స్‌ఫేర్

ముధోల్: మండల కేంద్రంలోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్‌ఫేర్ నిర్వహించారు. 350కి పైగా నమూనాలు, వర్కింగ్ మోడల్స్, 3డీ షోలు, రోబోటిక్, హర్రర్‌రూమ్, చంద్రయాన్ తదితర వాటిని విద్యార్థులు రూపొందించారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా. నరేష్, గురుకృప వొకేషన్ చైర్మన్ రామకృష్ణగౌడ్ వాటిని పరిశీలించారు. ప్రిన్సిపాల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్నయాదవ్, చైర్మన్ భీంరావు దేశాయి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఖమ్మం మహాసభకు తరలిన నాయకులు

లక్ష్మణచాంద: ఖమ్మంలో ఈనెల 3,4,5 తేదీల్లో నిర్వహించే మూడు విప్లవ పార్టీల విలీన మహాసభలకు మండలం నుంచి ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు తరలివెళ్లారు. సీపీఐ(ఎంఎల్), పీసీసీఐ, సీపీఐ రెవల్యూషనరీ వంటి పార్టీలు విలీనమై దేశ వ్యాప్తంగా ఒకే విప్లవ పార్టీగా సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పేరుతో ఆవిర్భవించబోతుందని సీపీఐ(ఎంఎల్) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగన్న తెలిపారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.లక్ష్మి, పార్టీ నాయకులు ఉన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

నిర్మల్‌టౌన్: నిర్మల్‌రూరల్ పోలీస్‌స్టేషన్ పెట్రోకార్ సిబ్బంది బాధితురాలు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించారు. జిల్లాకేంద్రంలోని ఆదిత్య ఆస్పత్రిలో పనిచేస్తున్న వర్ణ రూ.30 వేల విలువ గల సెల్‌ఫోన్ శనివారం ఆటోలో వెళ్తుండగా పోగొట్టుకుంది. వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. రూరల్ ఎస్సై చంద్రమోహన్ ఆదేశాలతో పెట్రోకార్ సిబ్బంది రమేశ్, ఆజాద్‌ఖాన్ ఆ ఆటోను పట్టుకుని ఫోన్‌ను బాధితురాలికి అప్పగించారు.

'కష్టపడే వారికి టికెట్ ఇవ్వాలి'

ఖానాపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి కష్టపడే వారికి బీజేపీ అధిష్టానం గుర్తించి టికెట్ ఇవ్వాలని పార్టీ మండల అధ్యక్షుడు టేకు ప్రకాశ్, పట్టణ అధ్యక్షుడు నాయిని సంతోశ్ కోరారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శనివారం వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి టికెట్ కేటాయిస్తే కార్యకర్తలు నిరాశచెందే అవకాశం ఉందన్నారు. గెలుపు గుర్రాలకే టికెట్ కేటాయించాలని కోరారు. సమావేశంలో రవీందర్, రాజన్న, శ్రీనివాస్, రవి, బాశెట్టి శివ, చంద్రశేఖర్, రమేశ్, వెంకటేశ్, వెంకటేష్, రాజేశ్వర్, నరేశ్, జీవన్ ఉన్నారు.

ప్రధాని సభ విజయవంతం చేయాలి

కడెం: ఆదిలాబాద్‌లో ఈనెల 4న నిర్వహించే ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ రాథోడ్‌రమేశ్ కోరారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్, నాయకులు మందపల్లి రమేశ్, రమణారెడ్డి, భాస్కర్, రవీందర్‌గౌడ్, మల్లేశ్, సత్తెన్న, సంజీవ్, తిరుమల్, భూమరెడ్డి ఉన్నారు.

వందశాతం పన్ను వసూళ్లు చేయాలి

కడెం: వందశాతం ఇంటి పన్ను వసూళ్లు చేయాలని డీపీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం కడెం, దస్తురాబాద్ మండలాల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్, ప్రజాపాలన పథకాలు, ఉపాధి పనులు, ఆర్థిక సంవత్సరం ముగింపు తదితర అంశాలపై చర్చించారు. ఎంపీడీవో అరుణ, ఎంపీవో రత్నాకర్‌రావు, ఏపీవో జయదేవ్ తదితరులు ఉన్నారు.

వడ్డీ మాఫీ సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: 2022–23 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను బకాయిలపై 90 శాతం వడ్డీమాఫీ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ కోరారు. పట్టణంలోని పలు కాలనీల్లో శనివారం ఆయన పర్యటించి పన్ను బకాయిలు వసూళ్లు చేశారు. ఈనెల 30 లోగా పన్నులు చెల్లించే వారికి ఈ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.